పారిస్ పరవశం
విశ్వక్రీడా సంరంభం
అట్టహాసంగా ఒలింపిక్స్ ప్రారంభం
› 14



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



కొనుగోళ్ల ఉత్సాహం
ఆల్‌టైమ్ హైకి నిఫ్టీ
తొలిసారి 24,835 వద్ద ముగిసిన సూచీ
› 8

శనివారం SATURDAY 27.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 32 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

శనివారం, సూర్యోదయం: 5-54, సూర్యాస్తమయం: 6-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి రాత్రి 9-21 వరకు. నక్షత్రం: రేవతి పగలు 1-01 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-46 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-54 నుంచి ఉదయం 7-37 వరకు. అమృతకాలం: ఉదయం 10-46 నుంచి పగలు 12-16 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

కాళేశ్వరం జలాల పంపింగ్‌కు 2 దాకా గడువు ఇస్తున్నం.. లేదంటే 50 వేల మంది రైతులతో వచ్చి మోటర్లు ఆన్ చేస్తం

# కేటీఆర్ సవాల్.. దిగొచ్చిన సర్కార్

## కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశపూర్వక జాప్యంపై అసెంబ్లీలో నిలదీస్తం



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందంతో కలిసి శుక్రవారం లక్ష్మీ పంప్‌హౌస్ వద్ద ఫోర్‌బేను పరిశీలిస్తున్న మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ ఇప్పటికైనా రైతుల కోసం ఆలోచించాలి
- కేసీఆర్‌ను బదనాం చేయాలనే ఆలోచనలు మానుకోవాలి
- ప్రభుత్వ కక్షపూరిత ధోరణితో రిజర్వాయర్లు ఎండిపోయినయ్
- నీళ్ల కోసం అన్నదాతల ఎదురుచూపు.. పట్టించుకోని సర్కార్
- మేడిగడ్డ మేటిగడ్డే.. కుట్రల్ని తట్టుకుని నిలిచి గెలిచిన కాళేశ్వరం
- గోదావరి జలాలను బీళ్లకు మళ్లించేందుకే కేసీఆర్ నిర్మాణం
- కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- బీఆర్ఎస్ బృందంతో మేడిగడ్డ పరిశీలన.. గోదావరికి పూజలు

వరంగల్, జూలై 26(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/జయశంకర్ భూపాలపల్లి, (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని సాగు, తాగునీటి అవసరాలను తీర్చే కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మీ పంపుహౌస్ (కన్నెపల్లి) నుంచి వెంటనే నీటి పంపింగ్‌ను ప్రారంభించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాలు ముగిసే ఆగస్టు 2 వరకు ప్రభుత్వానికి గడువు ఇస్తున్నామని, అప్పటికీ లక్ష్మీ పంపుహౌస్ నుంచి నీటిని పంపింగ్ చేయకపోతే, 50 వేల మంది రైతులతో వచ్చి తామే ప్రారంభిస్తామని అల్టిమేటం జారీ చేశారు. గోదావరి జలాలను బీడు భూములకు అందించాలన్న కేసీఆర్ సంకల్పాన్ని తామే నెరవేరుస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకుల బృందం రెండు రోజుల పాటు ఎగువ గోదావరి నుంచి దిగువ గోదావరి, ప్రాణహిత వరకు పర్యటించింది. ఇందులోభాగంగా పెద్దపల్లి జిల్లా › 2వ పేజీలో

## ఎత్తిపోతలకు ఉత్తమ్ ఓకే

### మిడ్‌మానేరు మొదలు రిజర్వాయర్లన్నీ నింపుతం



- ఎల్లంపల్లి నుంచి సాధ్యమైనన్ని నీళ్లు ఎత్తిపోస్తం
- రెండు, మూడు రోజుల్లో పంపింగ్‌ను ప్రారంభిస్తం
- సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ వెల్లడి
- బీఆర్ఎస్ డెడ్‌లైన్‌తో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక
- కాళేశ్వరంలో నీటిని నిల్వ చేస్తే ప్రమాదమట
- జల ప్రవాహానికి సమ్మక్క బరాజ్ కొట్టుకుపోతదట
- భద్రాచలం సహా 44 గ్రామాలు మునుగుతయట
- మంత్రి అవగాహనరాహిత్యం.. జర్నలిస్టుల విస్మయం

హైదరాబాద్, జూలై 26 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బరాజ్‌లు మినహా ప్రాజెక్టులోని మిగతా నీటి సరఫరా వ్యవస్థను అంతటినీ వినియోగిస్తామని, నీటి ఎత్తిపోతలను చేపడతామని రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు వినియోగం అంశంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని, ఆ మార్గదర్శకాలనే పాటిస్తామని తెలిపారు. తుది రిపోర్టును ఇచ్చేవరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పూర్తిగా తెరచిపెట్టాలని, బరాజ్‌ల్లో నీటిని నిల్వ చేయకూడదని ఎన్డీఎస్ఏ స్పష్టంగా చెప్పిందని, అందుకు అనుగుణంగానే గేట్లను తెరిచి పెట్టామని వివరించారు. ఆ 3 బరాజ్‌లు మినహా మిగిలిన కాళేశ్వరం సిస్టమ్ మొత్తాన్ని ఈ సీజన్‌లో వాడుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎల్లంపల్లికి వరద వస్తున్నదని, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంటున్నదని, రాబోయే రెండు, మూడ్రోజుల్లో నీటిని ఎత్తిపోతలను › 2వ పేజీలో

# ఎందరినో దాటి తెలంగాణ మేటి



కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే తలమానికంగా రాష్ట్రం

### సంపద పెరిగింది వాస్తవం

రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3,47,299గా, జీఎస్డీపీని రూ.14.63 లక్షల కోట్లుగా బడ్జెట్‌లో భట్టి ప్రస్తావించారు. కానీ, 2014లో 1,12,162గా ఉన్న తలసరి ఆదాయం 3 రెట్లు ఎలా పెరిగిందో చెప్పలేదు. రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.5.78 లక్షల కోట్లుగా ఉన్న జీఎస్డీపీ రెండున్నర రెట్లకుపైగా ఎలా వృద్ధి సాధించిందో వివరించలేదు. రాష్ట్ర బడ్జెట్ రూ.లక్ష కోట్ల నుంచి మూడు రెట్లకు పెరిగి.. రూ.2.91 లక్షల కోట్లకు ఎందుకు ఎదిగిందో ప్రజలకు వెల్లడించలేదు.

**ఎందుకంటే.. ఈ సంపద వృద్ధికి కారణం బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కాబట్టి!**

### అప్పులపై తప్పుడు ప్రచారం

పదేండ్లలో తెలంగాణ అప్పు రూ.75,577 కోట్ల నుంచి రూ..6.71లక్షల కోట్లకు పెరిగింది. దానికి అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి జరగలేదు.

- బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి



తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణకు సరిలేరెవ్వరు!

జీఎస్డీపీలో టాప్.. పదేండ్లలో 190 శాతం వృద్ధిరేటు

13 పెద్ద రాష్ట్రాలను వెనక్కి నెట్టి సరికొత్త రికార్డులు నమోదు

- రాబడి లోనూ రారాజే.. 12% దాటిన వార్షిక పన్ను ఆదాయ వృద్ధి
- జాతీయ సగటుతో పోల్చితే అనేక అంశాల్లో రాష్ట్రం ముందంజ
- రుణాల కట్టడిలో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన తెలంగాణ
- పదేండ్ల ఆర్థిక ప్రగతికి అద్దంపట్టిన సామాజిక ఆర్థిక సర్వే-2024
- అయినా అప్పల కుప్పగా మారిందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం
- సంపద వృద్ధిని ప్రస్తావించకుండా పదే పదే రుణాల ప్రస్తావన
- వాస్తవాలను దాచి ప్రజలను మభ్యపెట్టేందుకు విఫలయత్నం

2014లో తెలంగాణ ఎట్లున్నది? ఆర్థిక స్థితిలో ఎక్కడున్నది? పదేండ్లలో ఎట్ల కొత్త శిఖరాలకు చేరింది? ఎంత సంపద పెరిగింది? తెలంగాణ దశాబ్ది ప్రగతికి ఆర్థిక సర్వేలు ప్రశంసలు కురిపిస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం అప్పల దగ్గరే ఆగిపోయింది. అభివృద్ధిని దాచి.. అప్పలను బూచిగా చూపుతూ తప్పుడు ప్రచారానికి దిగుతున్నది. › 3

## ఎల్ఆర్ఎస్ పరిష్కారానికి ప్రత్యేక బృందాలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క › 12

## ఆన్‌లైన్ న్యూస్‌పై నియంత్రణ!


- వెబ్‌సైట్లు, పాడ్‌కాస్ట్‌లు, సోషల్‌మీడియా కామెంటరీ సహా అన్ని రకాల వార్తలు చట్ట పరిధిలోకి
- బ్రాడ్‌కాస్టింగ్ ముసాయిదా బిల్లులో ప్రతిపాదన › 7

## 30 నుంచి తిథి భోజనం

- మధ్యాహ్న భోజనంలో కొత్త ప్రోగ్రాం
- పేరుపై వివాదం.. మార్చాలంటున్న ఉపాధ్యాయ సంఘాలు › 10




# స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయండి




- గడువులోగా బీసీ కమిషన్ నివేదిక ఇవ్వాలి
- ధరణి సమస్యలపై సమగ్ర చట్టం అవసరం
- ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించండి
- పైలట్ ప్రాజెక్టుగా ఓ మండలంపై అధ్యయనం
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, జూలై 26 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సీఎం అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడానికి ఉన్న ఆటంకాలు ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నుంచి రాష్ట్ర ఎన్నికల › 10వ పేజీలో

### ఇప్పట్లో అనుమానమే! › 10


- స్థానిక ఎన్నికలకు అడ్డంకులెన్నో
- నివేదిక ఇవ్వని బీసీ కమిషన్
- సుప్రీంకోర్టు తీర్పు నిచ్చినా మొదలేకాని ట్రిపుల్ టెస్ట్
- ఓటరు జాబితా ప్రాతిపదికన వెళ్తే న్యాయపరమైన చిక్కులే

# వైద్యశాఖ బదిలీల్లో అక్రమాలు!



- నిగ్గుతేల్చిన ఇంటెలిజెన్స్.. ముఖ్యమంత్రికి నివేదిక
- కోరుకున్న చోట పోస్టింగ్‌కు రూ.లక్షల్లో వసూళ్లు
- సంఘాల నేతల నుంచి హెచ్‌వోడీల దాకా పాత్ర
- నర్సుల నుంచి ప్రొఫెసర్ల వరకు అడ్డదారులు
- అందుకే సీనియార్టీ, వేకెన్సీ జాబితాల్లో మార్పులు

హైదరాబాద్, జూలై 26 (నమస్తే తెలంగాణ): వైద్యశాఖలో జరిగిన బదిలీల్లో కుంభకోణం జరిగినట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు తేల్చినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు నివేదిక సిద్ధం చేసినట్టు సమాచారం. కోరుకున్న చోట పోస్టింగ్‌లు ఇస్తామంటూ ఒక్కొక్కరి నుంచి రూ.లక్షలు వసూలు చేసినట్టు ఇంటెలిజెన్స్ విభాగం తన నివేదికలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది. అందుకే సీనియార్టీ జాబితాలో పలువురి పేర్లు మాయం అయ్యాయని, మరికొందరివి తప్పుడు వివరాలు నమోదయ్యాయని, వేకెన్సీ జాబితాపైనా ఆరోపణలు వచ్చాయని నిగ్గుతేల్చినట్టు పేర్కొన్నాయి. ఇందులో యూనియన్ల లీడర్లు మొదలుకొని ఓ హెచ్‌వోడీ దాకా ఉన్నట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు తేల్చాయని సమాచారం. వైద్యారోగ్యశాఖ మంత్రి కార్యాలయంలోని ఒకరిద్దరు సిబ్బందికి సైతం ఇందులో పాత్ర ఉన్నట్టు స్పష్టం చేసినట్టు సమాచారం. దశాబ్దాలుగా › 3వ పేజీలో






తమకు రుణమాఫీ కాకపోవడంపై కరీంనగర్ జిల్లా మొలంగూర్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్‌తో వాగ్వాదానికి దిగిన కన్నాపూర్ రైతులు

## 8 గ్రామాల్లో ఒక్కరికీ మాఫీ కాలే!

జనగామ జిల్లా చిల్పూరు మండలంలో రుణమాఫీ చిత్రం

బ్యాంకు ఎదుట రైతుల ధర్నా

**మాఫీ చేయనంత తప్పు మేమేం చేసినం?**

బ్యాంక్ మేనేజర్‌ను నిలదీసిన కన్నాపూర్ రైతులు › 10